

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 23 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 21




## నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మేడారం పర్యటన

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు సన్నాహం

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క అధికార యంత్రాంగం

భారీగా ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క మిగతా 2లో..

అంగ రంగ వైభవంగా ప్రారంభమైన

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

2లో


















# నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# మేడారం పర్యటన

మొదటి పేజీ తరువాయి..

సారలమ్మ తల్లుల చెంతకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు అయ్యింది. మంగళ వారం మధ్యాహ్నం 12 గంటలకు మేడారం చేరుకోనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగున్నర గంటల పాటు తల్లుల సన్నిధిలో మేడారం అభివృద్ధి కోసం పూజలతో మమేకం కానున్నారు. గతంలో మేడారం జాతరకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. తొలిసారిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం మేడారం క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం వస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం... బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల్లో అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు



వెళ్లడం... దర్శనాలతో సరిపుచ్చేవారు. మేడారం అభివృద్ధిపై ఏమాత్రం పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే సీఎం అధికారులను ఆదేశించారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వీకెండ్, సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.



## అంగ రంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

### బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మ వారు
### శరన్నవరాత్ర మహోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ , సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రాకాళి దేవాలయంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలు సోమవారం అంగ రంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. శరన్నవరాత్ర మహోత్సవాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, ఎంపి డాక్టర్ కడియం కావ్యలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం అమ్మ వారికి నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం అర్చకులు అమ్మ వారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపారు. అమ్మ వారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యాహవాచనం , ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మ వారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు , పంచోధకాలు, ఔషధులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు అమ్మ వారికి అభిషేకం నిర్వహించారు. భేరీపూజ నిర్వహించిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మ వారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తరువాత అమ్మ వారిని ఉదయం వృషభ వాహన సేవ, సాయంకాలం మృగవాహన సేవ మీద ఊరేగించారు.

## యూరియా పక్క దారి



పరకాల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: యూరియ కోరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచిస్తుండగా అధికారులు మాత్రం యూరియా ను పక్కదారి పట్టిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం సోమవారం పరకాల మండలం నాగారం గ్రామంలో రైతులకు పంపిణీ చేయవలసిన యూరియా లో నుండి సంబంధిత అధికారి సుమారు 8 బస్తాలు తన బంధువుల కోసం కమలాపూర్ మండలం శనిగరం కు వెహికిల్ ద్వారా పంపించినట్లు రైతులు తెలిపారు. గమనించిన రైతులు వెహికిల్ ను వెంబడించి నడికూడలో పట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఘటన గ్రామంలో తీవ్రమైన చర్చకు దారి తీయగా అధికారి పై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఉత్తమ అధ్యక్షుడిగా రాజేందర్ కు ప్రశంస



గణపురం, రూరల్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో గణపురం మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరం రాజేందర్ కు ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి అధ్యక్షతన డాక్టర్ మధు పాక ఎల్లయ్య లో చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సంఘాలను అంబేద్కర్ వాదానికి కృషి చేస్తున్న సందర్భంగా రాజేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ సలహాదారులు డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ కుమార్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య సీనియర్ నాయకులు కొమ్ముల సురేందర్ లు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

### బైక్ ను బస్ ఢీకొట్టడంతో గాయాలపాలైన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్ కు పంపించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్): సూర్యాపేట నుండి ఏటూరు నాగారంకు వెళ్తున్న బస్ చిన్నబోయిన పల్లి కి వస్తున్న బైకు ను ఢీకొట్టడంతో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో సోమవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి విచ్చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేపటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమములో గాయాలతో ఉన్న వ్యక్తిని హాస్పటల్ కు పంపించి మంత్రి సీతక్క తన మానవత్వాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎంతో బిజీ షెడ్యూల్లో ఉన్నప్పటికీ ప్రమాదం జరిగిన వ్యక్తి దగ్గరికి వచ్చిన సీతక్క బాధితుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం కోసం

# అధికారుల చర్యలు చేపట్టాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 157 దరఖాస్తులను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె .నారాయణ, జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు ,



అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలి

### కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలి

### సీఎం ఏ.రేవంత్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికా వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను







ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. భూసేక రణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు,జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృ ద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఈ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , డీఎఫ్ఓ లావణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి, పరకాల ఆర్డిఓ కే.నారాయణ ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటీ, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ వినతుల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వివిధ విభాగాలకు సంబంధించి 75 ఫిర్యాదుల స్వీకరణ**

**ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రీవెన్స్ వినతుల పరిష్కారం పై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 75 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్ ,వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, పన్నుల అధికారి రామకృష్ణ, ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో అంతర్ రాష్ట్ర దొంగల ముఠా

**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100 కి ఫోన్ చేయండి**

**ప్రజలను అప్రమత్తం చేయడం కోసం ఆటో లో మైక్ ద్వారా**

**అవగాహన కల్పిస్తున్నాం: సీఐ హరికృష్ణ**



కమలాపూర్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలో అంతర్ రాష్ట్ర దొంగలు సంచరిస్తున్నారనే సమాచారం నిమిత్తం ప్రజలు జాగ్రత్తలు వహించాలని సీఐ హరికృష్ణ కోరారు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి గ్రామానికి ఆటో పంపి మైక్ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా పండుగ సందర్భంగా చుట్టాల ఇంటికి వెళ్తున్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్నారని, ఒంటరిగా నివసిస్తున్న వృద్ధులను కూడా లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్ప దంగా ఎవరైనా కనిపిస్తే 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

### వనదేవతలకు మొక్కులు

### రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

తాడ్వాయి సెప్టెంబర్ 22మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె తల్లులకు సీరె, సారె, పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించనున్న నేపద్యం లో చేపట్టుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు,ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.









# రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గీసుగోండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నానో యూరియా వాడకం పెంచాలి అని, నానో యూరియా పై రైతులలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే యూరియా పంపిణీని పూర్తిగా పర్యవేక్షించి, దళారులు లేదా అక్రమ రవాణా లాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వరంగల్ ఏడిఏ నర్సింగం, గీసుగోండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాల ఏవోలు, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, ప్రైవేట్ కంపెనీల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి

వరంగల్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు నర్సంపేట ఉమారాణి జడ్పీ సీఈఓ మరియు డిఆర్డిఓ ఇంచార్జ్ రామ్ రెడ్డి ,హౌసింగ్ పిడి గణపతి , జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి తో కలసి ప్రజావాణి నిర్వహించారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 112 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని దరఖాస్తు దారునికి అర్థం అయ్యేలా చెప్పాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, వరంగల్, ఖిల్లా వరంగల్ తహసిల్దార్లు శ్రీకాంత్,ఇక్బాల్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు

# ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వరంగల్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్ లతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ముఖ్య మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు సూచించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నుండి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఫారెస్ట్ అధికారి అనుజ్ అగర్వాల్, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ మరియు ఎన్ హెచ్ మేనేజర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 176.52 హెక్టార్లలో భూమి అవసరం ఉందని, దానిలో 147.30 ఎకరాల భూ సేకరణ పూర్తి అయిందని, 29.22 హెక్టార్ల భూమి పెండింగ్ ఉందని ,12.84 హెక్టార్లు భూ సమస్య ఉందని,5.19 ఎకరాలు అవార్డింగ్ అయి భూమి రాశి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉందని,11.19 ఎకరాలు తమరు ఆదేశాల మేరకు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఫణి కుమార్, ఎన్ హెచ్ మేనేజర్ సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.




# వరంగల్ కవులు కళాకారులకు పెట్టింది పేరు

### కవులు, కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### అలరించిన ప్రజా సాహిత్య కళాకారుల ప్రదర్శనలు

### కళాకారులను సత్కరించిన ఎంపి డా.కడియం కావ్య

హనుమకొండ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో సోమవారం రెండో రోజు కాకతీయ నృత్య నాటకోత్సవాల ముగింపు వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ అంటేనే కవులు కళాకారులకు పెట్టింది పేరు అని అన్నారు. బమ్మెర పోతన, సోమనాథుడు వంటి మహానుభావుల వారసత్వాన్ని





స్వీకరించిన కవులు, రచయితలు ఇక్కడ ఉన్నారని తెలిపారు. దాశరథి, కాళోజీ సోదరుల వంటి వారు వరంగల్ సాహిత్యరంగంలో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. వరంగల్ నగరాన్ని సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రన్ని నిర్మించి ప్రారంభించింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులు, కళాకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి ఆర్థిక సహాయం, ఇంటి స్థలాలను అందిస్తోందన్నారు. కోటి రూపాయల నగదు పురస్కారాలు, సామాజిక భద్రత కల్పించడం, పింఛన్లు వంటి చర్యల ద్వారా వారి కళా వారసత్వాన్ని కాపాడటంతో పాటు, వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కవులు కళాకారులకు ఇస్తున్న ప్రాముఖ్యతకు ఇది నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, మరియు ఇతర కౌలు కళాకారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ కనకదుర్గమ్మ , మదన పోచమ్మ దేవాలయంలో

## అంగ రంగ వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు

### బాలా త్రిపుర సుందరి మాతగా దర్శనం ఇచ్చిన అమ్మ వారు



పరకాల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ, మదన పోచమ్మ దేవాలయంలో సోమవారం దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, హోమం నిర్వహించారు. అమ్మ వారిని బాలా త్రిపుర సందరిగా అలంకరించి పూజారాధానలు జరిపారు. బాలా త్రిపుర సుందరిగా అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపియు పిఎస్ ఎదిర పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు బోధించుటకు ఇన్స్పెక్టర్ ఆయా నియామకం



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ఎం పి యు పి ఎస్ ఎదిర పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు బోధించుటకు గాను ఇన్స్ట్రక్టర్ ఆయా నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము విద్యార్హత ఇన్స్ట్రక్టర్ కు ఇంటర్మీడియట్, ఆయా కు 7వ తరగతి ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మంగళవారం సాయంత్రం 5 గంటల లోపు ఎం ఆర్ సి కార్యాలయం లో దరఖాస్తులు ఇవ్వగలరని మండల విద్యా శాఖ అధికారి వెంకటాపురం జి వి వి సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలియజేయడం జరిగింది.

# లోక కళ్యాణ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి



నగర మేయర్ గుండు సుధారాణి

ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులకు

ఆహార భద్రత ప్రమాణాలపై శిక్షణ కార్యక్రమం

ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న మేళా

కమిషనర్ తో కలిసి పాల్గొన్న నగర మేయర్





వరంగల్ టౌన్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: నగరం లోని వీధి వ్యాపారులు ఫుడ్ స్ట్రీట్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా ) ఆధ్వర్యం లో ఆహార భద్రత ప్రమాణాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫుడ్ కు సంబంధించిన వ్యాపారాలు నిర్వహించే వ్యాపారులు రుచి నాణ్యత ప్యాకింగ్ అంశాలను దృష్టి లో ఉంచుకొని వ్యాపారాలు నిర్వహిస్తే విజయ వంతం అవుతారని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు ఇష్టపడే ఫుడ్ కు చెందిన వ్యాపారాలు చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని ఫుడ్ వ్యాపారాలు నిర్వహించే వారికి కూడా గ్రూపులు ఏర్పాటు చేసి లోన్ లు అందించేలా చూస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడాలన్నారు.పి ఎం స్వనిధి పథకం లో భాగం గా అందించే రుణాలను వినియోగించుకుని వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని డిజిటల్ చెల్లింపుల పై అవగాహన పెంచుకోవాలని ఫుడ్ సంబంధిత వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై శిక్షణ అందజేస్తున్నామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కొత్తగా వ్యాపారాలు నిర్వహించుకోవాలను కునే వీధి వ్యాపారులు ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులు ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే లోక కళ్యాణ్ మేళా లో తమ పేరు నమోదు చేసుకొని అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వీధి వ్యాపారులు ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ (ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) వారు అందజేసే సర్టిఫికెట్ పొందాలని అట్టి సర్టిఫికెట్ ఎలా పొందాలో మెప్మా అధికారులు అవగాహన కలిగించాలని , నాణ్యమైన ఉత్పత్తులతో తయారు చేసే ఆహార పదార్థాలకు మార్కెట్ లో డిమాండ్ ఉంటుందని తెలిపారు. నగరం లో వ్యాపారాలు నిర్వహించుకునే ఫుడ్ స్ట్రీట్ వ్యాపారులు రోజు వారి వ్యాపారాలు ముగిసిన అనంతరం మిగిలిపోయిన వ్యర్థాలను కవర్ లో కట్టి మీ వద్దకు వచ్చే శానిటేషన్ సిబ్బందికి అందజేసి బల్దియా కు సహకరించాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భం గా ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి విధి విధానాలను చేపట్టాల్సిన హైజీన్ పద్ధతులను దృశ్య మాధ్యమం ద్వారా వివరించారు. కార్యక్రమంలో పిడి మెప్మా జోనా, డి ఎం సి రజిత రాణి, టి ఎం సి లు రమేష్, వెంకట్ రెడ్డి తోపాటు సి ఓ లు ప్రవీణ్, శ్రీలత ,సుజాత , గుండు రమాదేవి, అలీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---



## అంబేద్కర్ వాదులు కొమురయ్య, రాజయ్యలకు ఘన సన్మానం


టేకుమట్ల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : అంబేద్కర్ వాదులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్యకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్యకు ఘనంగా సన్మానం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుబాక ఎల్లయ్య మధు పాక ఎల్లయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య లు తెలిపారు. ఆదివారం రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రాల్లోని హనుమకొండ సైన్స్ అండ్ ఆరట్స్ కాలేజీలో నిర్వహించిన అంబెద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వీరి ఇరువురికి శాలువా కప్పి మెమెంటో అందజేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధు పాక ఎల్లయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యలు మాట్లాడుతూ టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మారేపల్లి కొమురయ్య, టేకుమట్ల మండలంలోని కుందన పల్లి గ్రామానికి చెందిన అరకొండ రాజయ్యలు గత 20 సంవత్సరాల నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘంలో చురుకుగా పనిచేస్తూ, అంబేద్కర్ వర్ధంతిలు జయంతుల కార్యక్రమాలు దిగ్విజయం చేసుకుంటూ, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని నేటి యువతకు అర్థం చేయిస్తూ, అంబెద్కర్ యువజన సంఘం బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బొమ్మల అంబేద్కర్, తప్పట్ల వీరన్న, జిల్లా కన్వీనర్ మహంకాళి యాదగిరి, కే సురేందర్, సీనియర్ నాయకులు రౌతు రమేష్, కొమురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# శారద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### శ్వేతార్క లో తొలి రోజు శైలపుత్రి అలంకరణలో అమ్మవారు



వరంగల్ లీగల్: సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రారంభం కాగా, తొలుత మండపస్థిత పూజ నిర్వహించి అమ్మవారి ఉత్సవమూర్తిని దేవాలయ ప్రాంగణంలో ఊరేగించిన అనంతరం అనంతానంద గురువు పూజ నిర్వహణానంతరం బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయి కృష్ణ శర్మ దంపతులు పూజలు ప్రారంభించారు. అమ్మవారి కి అభిషేకము నిర్వహించి, అలంకరణ షోడశ ఉపచార, చతుర్ షష్టి పూజలు ఘనంగా నిర్వహించారు. హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తులకు అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ రాధా విజయకోటి భాగ్యలక్ష్మి ఉమారాణి రఘువీర్ అనంతకృష్ణ ధ్రువంతి కృష్ణ అనగా పుష్పాన్విత కైవల్య శతాషి కృష్ణ హర్ష స్వామి పాల్గొన్నారు.





# గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉన్న



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో
ఉన్న కూడా సంక్షేమ పథకాలు అమలులో జాప్యం లేదు
వ్యక్తిని వ్యవస్థను చూసి కాదు అభివృద్ధిని చూసి ఆదరించండి
ప్రజలు ఓటు వేసి గెలిపించిన
ప్రతి ఒక్కరం చిత్తశుద్ధితో ప్రజల కొరకు పనిచేస్తున్నాం
రాజకీయ లబ్ధి కోసం పేద ప్రజలను
అస్త్రంగా మలుచుకుంటున్న నాయకులు
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,
ఒకే రోజు సుమారు 1.70కోట్ల విలువైన చెక్కుల పంపిణీ చేసిన
ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,ఎంపీ డాక్టర్ కడియం కావ్య




హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచే ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను వింటూ, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని, పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఒకే రోజు దాదాపు రెండు కోట్ల విలువైన పథకాల లబ్ధి వరంగల్ పశ్చిమ ప్రజలకు చేరుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల సాధ్యపడిందన్నారు. పేదల పెళ్లిళ్ల భారం తగ్గించడానికి కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు ఆశీర్వాదం అవుతున్నాయని పేర్కొన్నారు. వైద్యం అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ప్రాణరక్షకంగా నిలుస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు'తో స్వంత గృహం కల నెరవేరుతుందన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే నిదర్శనం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు కనబడవు. వారు చేసే పని ఒక్కటే అబద్ధపు ప్రచారం. ప్రజల మనసులో అనుమానాలు కలిగించడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్నా, సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పని చేసుకుంటున్నాయన్నారు. 20 ఏళ్ల పాలనలో వరంగల్ వెనుకబాటులోకి నెట్టినవారు నేటి బోధకులు కావడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం పేరుతో స్వలాభం చూసినవారు, పేదల ఆత్మగౌరవం పేరుతో మోసం చేసినవారు నేడు మంచివారమని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. వారిని ప్రజలే గద్దె దింపారు, మళ్లీ గద్దెపైకి రానివ్వరు అని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.నేను చేసే ప్రతి పని ప్రజల కోసం, ఎవరి వ్యక్తిగత లాభం కోసం కాదని తెలిపారు. ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందడం, ప్రతి యువకుడికి అవకాశాలు రావడం, ప్రతి మహిళ గౌరవంగా జీవించడం ఇవే నా లక్ష్యాలు. ప్రతిపక్ష నాయకులు పేదలను అస్త్రంగా మలచుకుంటే, నేను పేదల ఆత్మీయుడిగా, సహాయకుడిగా ఉంటానని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం ఎవ్వరినీ మభ్య పెట్టడం నా పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రక్తహీనత రాకుండా మహిళలు పోషక ఆహారాన్ని తీసుకోవాలి: సిడిపిఓ రాధిక

కాటారం, సెప్టెంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: రక్తహీనత రాకుండా మహిళలు పోషకాహారాన్ని తీసుకోవాలని సిడిపిఓ రాధిక అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రేగుల గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, సిడిపిఓ రాధిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ గర్భిణి, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలు పోషణ లోపం బారిన పడకుండా ప్రతి అంగన్వాడి లలో అవగాహన సదస్సులు పోషణమాస కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, వాటి పోషకాలు తీసుకోవాలన్నారు, వాటి ద్వారా ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ వంటి, పోషకాలు శరీరానికి అందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో తోటలు పెంచుకోవాలని సూచించారు. కిశోర బాలికలకు రక్తహీనత రాకుండా పల్లి పట్టీలు ఇస్తున్నామని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుమల మాట్లాడుతూ అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణి దశలో మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. మంచి ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యకరమైన పిల్లలు జన్మిస్తారని తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీణ, అంగన్వాడీ టీచర్లు కమలాదేవి, అన్నపూర్ణ, శ్రీలత, ప్రమీల, దివ్య, రోజా ఏఎన్ఎం రజిత ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## అన్నదమ్ముల మధ్య ఘర్షణ ఒకరు మృతి



వెంకటాపురం,నూగూరు సెప్టెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం పంచాయతీ పరిధి చిరుతపల్లిలో సోమవారం . అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో గొంది మాధవరావు (32) అనే యువకుడు తలపై బలమైన ఆయుధంతో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఈ ఘటన వారి ఇంటి సమీపంలోనే జరిగినట్లు తెలిసింది. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

జిల్లా సర్పంచ్ ల ఫోరం డిమాండ్





ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్): అభివృద్ధి పేరుతో గ్రామపంచాయతీ సర్పంచుల చేత వెట్టి చాకిరీ చేయించి, సర్పంచుల మెడ మీద కత్తి పెట్టి పనులు చేయించి ఇప్పటివరకు బిల్లులు మాత్రం ఇవ్వడం లేదని సర్పంచ్ ల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ లో ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లు తక్షణమే విడుదల చేయకపోతే సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య, సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాల పనులను గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి చేశామని, నేటి వరకు బిల్లులు రాక అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని వారు వివరించారు బిల్లులు చెల్లించని పక్షంలో ముఖ్యమంత్రి సీతక్క ఇతర మంత్రుల పర్యటన అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన భూపెల్లి రాజు




కాటారం, సెప్టెంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో జరుగుతున్న జిపిఎల్ 2 క్రికెట్ పోటీల్లో డి ఎస్ బి టీంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెల్లి రాజు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ , కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశా రు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరా లను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరి గణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డీఎఫ్ఓ బి.విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ , తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, క్రీష్ణవేణి,ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటీ, మైనింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





## జాతీయ రహదారుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయుటలో అవసరమైన భూ సేకరణ ప్రక్రియను జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణ వంటి పలు అంశాలపై డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపాలన్నారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, జనగామ ఆర్డిఓ గోపి రామ్, ఆర్ అండ్ బి ఈఈ స్వరూప రాణి, మైనింగ్ అధికారి విజయ్ కుమార్, ఎఫ్ ఆర్ వో కొండల్ రెడ్డి, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప వేడుకలు బతుకమ్మ, దసరా పండుగలు

### భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి

### గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వరంగల్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. సోమవారంవరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధ్యక్షతన వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్ల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. అదే విధంగా హాసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ సమీపం లోని ట్రైనింగ్ సెంటర్ నందు హసన్పర్తి, ఐనవోలు మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో సద్దుల బతుకమ్మ , దసరా పండుగ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగలు తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప వేడుకలు అని



అన్నారు. ప్రజలు భారీగా పాల్గొనే ఈ పండుగలకు సంబంధించి భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, పార్కింగ్, ఆరోగ్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పండుగలు శాంతియుతంగా, ఆనందంగా జరగేలా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, ప్రజలు సంతోషంగా పండుగలను జరుపుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి 2 నుంచి 3 నెలల ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించుకొని గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేసుకుందామన్నారు. సమావేశంలో జెడ్పీసీఈవో రామ్ రెడ్డి, డిపీఓ కల్పన, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవోలు శంకర్ నాయక్, వెంకటరమణ, కరుణాకర్ రెడ్డి, ఎంవో రఘుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేస్తే

# చర్యలు తప్పవు



### తహసిల్దార్ వెంకటేశ్వర్లు

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలోని సర్వే నెంబర్ 194 లోని ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని సమాచారం అందుకున్న తహసిల్దార్ వెంకటేశ్వర్లు సోమవారం సదరు సర్వే నెంబర్ లోని భూమి వద్దకు వెళ్లి అక్రమ కట్టడాలను పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పైన పేర్కొన్న నెంబర్ లోని భూమి ప్రభుత్వ భూమి అని అందులో అక్రమ కట్టడాలు చేయవద్దని అన్నారు. ఒకవేళ ఇల్లు లేనివారు ఉంటే దరఖాస్తు చేసుకుంటే ఈ విషయాన్ని కలెక్టర్ ఎమ్మెల్యేదృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాలతో విచారణ జారిపి అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఒక వేళ గతంలో పట్టాలు ఇస్తే టిఎస్ బీ పాస్ కు అప్లై చేసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు వచ్చే వరకు ఎటువంటి ఇళ్ల నిర్మాణం చేపట్టారదని తెలియజేశారు. దళిత రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి మాట్లాడుతూ సర్వే నెంబర్ 194 లో దాదాపు 100 ఎకరాల ఖాళీ స్థలం ఉందని అందులో గతంలో 30 దళితకుటుంబాలకు 50 ఎకరాల వరక ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎస్సీ కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లలో అన్యాయం జరిగిందని పర్సెంటేజ్ ప్రకారం వారికి 15 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలని గతంలో



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కావున ఎస్సీ కాలనీలోని అర్హులైన నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని యాదగిరి తహసిల్దార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సతీష్,పంచాయతి కార్యదర్శి సునీల్ కృష్ణ,గ్రామ పాలనాధికారి వినోద,కారోబార్ బాలనర్సు ఎస్సీ కాలనీ వాసులు పాల్గోన్నారు.



### గ్రామాలలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### ప్రత్యేక మండపాలలో కొలువుదీరిన దుర్గామాత

రాయపర్తి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలలో దుర్గ మాత విగ్రహాన్ని వేదపండితుల వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని ప్రతిష్టించారు మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు ఆ దుర్గామాత ఆశీస్సులతో గ్రామాలన్నీ పాడి పంటలతో పచ్చని పంట పొలాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దుర్గాదేవిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు.

### ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గణపురం రూరల్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామంలో నేడు మంగళవారం కేంద్ర ఆయుష్ శాఖ, మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రతి సంవత్సరం 23 సెప్టెంబర్ తేదీని గ్లోబల్ ఆయుర్వేదిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్ శాఖ 10 వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రజలు భూగోళం కొసం అనే నినాదంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారుగణపురం మండలం మైలారం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో ఆయుష్ భూపాలపల్లి శాఖ నిర్వహించబోయే ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



### అధిక ధరలకు యూరియా విక్రయిస్తే చర్యలు: ఏఓ పూర్ణిమ

కాటారం, సెప్టెంబర్ 22, మేజర్ సూర్య న్యూస్: యూరియా కొరత పేరుతో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ అన్నారు. మండల కేంద్రంలోనీ ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వతో పాటు రికార్డులను పరిశీలించారు. ప్రతి రైతు వివరాలను ఈపాస్ లో నమోదు చేసిన తర్వాతే యూరియా విక్రయించాలని సూచించారు. యూరియాతోపాటు ఇతర ఎరువులు లేదా గుళికలను బలవంతంగా అంటగట్ట వద్దని అన్నారు. రెండోసారి యూరియా వినియోగించే రైతులు నీటిలో కరిగే నానో డిఏపి, నానో యూరియా పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

### కిశోర బాలికలకు సమతుల్య ఆహారాన్ని అందించాలి



చిట్యాల, సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్: బాలికలకు పౌష్టికాహారమైన సమతుల్య ఆహారాన్ని అందించాలని పల్లె దవాఖాన వైద్యులు రాకేష్ అన్నారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో అంగన్ వాడి కేంద్రాలలో సోమవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాకాణ వైద్యులు డాక్టర్ రాకేష్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద లు మాట్లాడుతూ బాలిబాలికలకు బయట తిను బండారాలు భుజించ కుండ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు పాలలో ఉండే పోషకాలు విటమిన్ ల వలన రోగ నిరోధక శక్తి పెరిగి అంటు వ్యాధులు రాకుండ ఉంటారని అన్నారు. చిరు ధాన్యాలకు సంబంధించిన భోజనాన్ని తీసుకోవాలని, సేంద్రియ ఎరువులు వాడి, పంటలు పండించాలని సూచించారు. సమతుల్య ఆహారం, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కిశోర బాలికలకు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ముగ్గురు గర్భవతులకు శ్రీమంతాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ అంగన్ వాడి టీచర్లు రమణమ్మ, అనిత, త్రివేణి, ఏఎన్ఎం సంధ్య, ఆశ వర్కర్స్ అనిత, రమ తదితరులు పాల్గొన్నారు.

### పండుగ పూట రైతుల కుటుంబాల్లో ఆనందం లేకుండా చేస్తున్నారు



గణపురం, రూరల్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: యూరియా కొరత వల్ల రైతుల కుటుంబాల్లో దసరా సద్దుల బతుకమ్మ పండుగ ఆనందం లేకుండా ప్రభుత్వం చేస్తుందని బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణా కర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బతుకమ్మ సంబ రాలు మొదలైనా రైతులకు మాత్రం యూరియా కష్టాలు తప్పడం లేదని గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో రైతులు ఒక్కసారైనా యూరియా కోసం సొసైటీల ఎదుట క్యూలో నిలబడలేదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే రాత్రి ఒంటి గంటకు రైతుల కడుపు మంటలు ఆపుకోలేని స్థితిలో ఎరువుల బస్తా కోసం కాచుకొని కూర్చోవాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంకో రెండు నెలల్లో కోతకు వచ్చే పంట యూరియా లేక వాడిపోతుందేమోనన్న భయం రైతులను వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# స్థాయిని మరిచి మాట్లాడడం సరికాదు



## అసమర్థ పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

## రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్

టేకుమట్ల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు, చేస్తున్న సందర్భాలలో మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డిని, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యానాలు చేస్తూ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, అట్లాంటివి పునరావృతం అయితే బిఆర్ఎస్ కార్యకర్తల చే తగిన గుణపాఠం చెప్తామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి ఇసుక మాఫియాను పెంచి పోషిస్తుందని, ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనుచరులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని, ఎవరు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారో టేకుమట్ల ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార దాహంతో అమలుకు నోచుకొని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించడంలో విఫలమైందని ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నాడని, పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అసమర్థ పాలన కొనసాగిస్తున్నాడని, దానికి నిదర్శనం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడమే అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, మాజీ సర్పంచులు కొలిపాక రాజయ్య, పొన్నం కోమల చంద్రయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు సదానందం, బందెల నరేష్, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, లాడి రవీందర్ బోనాల సతీష్, పసరగొండ లక్ష్మణ్, నానవేన కుమార్, గిరవేన భాస్కర్, సాద మహేందర్, పోతన వేణి అరుణ్ కుమార్,ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గట్టికల్ గీత కార్మిక సంఘం అధ్యక్షులుగా మెరుగు ప్రభాకర్ గౌడ్



రాయపర్తి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులుగా మెరుగు ప్రభాకర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా దొనగాని యాదగిరి గౌడ్ లు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం గ్రామంలోని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెరుగు ప్రభాకర్ గౌడ్ ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు కల్లుగీత కార్మిక సంఘం అభివృద్ధి కోసం సంఘం సభ్యుల సహాయ సహకారాలతో సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కళ్ళు గీత కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



రాయపర్తి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: చదువుకున స్నేహితురాలి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కలిసి చదువుకున్న పదవ తరగతి మిత్రులు సోమవారం స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2005 - 2006 విద్యా సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులలో ఐత అనిత తండ్రి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందాడు. దాంతో స్పందించిన 10వ తరగతి మిత్రులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న మిత్రుల్లో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన అందరం కలిసి అండగా ఉంటామని తెలిపారు. స్నేహమంటే కష్టసుఖాలలో పాలు పంచుకోవడమే నిజమైన స్నేహమని అన్నారు ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఐత రాజేష్, ఐత రాజు, ఉండాది సురేష్, మహేశ్వరి, అనిత, సంబరాజు, విష్ణు, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోస ప్రభుత్వానికి అధికారులకు పట్టదా

### యూరియా కోసం అర్ధరాత్రి నుండి సొసైటీ వద్ద పడిగాపులు

### ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కండె రవి



గణపురం రూరల్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: నెలల తరబడి రైతులు యూరియ కోసం గోస పడుతున్నా ప్రభుత్వం అధికారం యంత్రాంగం స్పందించడం లేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కండె రవి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో సోమవారం యూరియా బస్తాల కోసం రైతులు తెల్లవారుజామున ఒకటి, రెండు, గంటల నుండి కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందని సొసైటీ పాలకవర్గం పోలీసు యంత్రాంగం అక్కడ లేకపోవడం వల్ల ఒక్కసారిగా లోపలికి వెళ్లి తొక్కిసలాటకు గురి కావడం జరిగిందని అన్నారు. గత వారం రోజుల నుండి సొసైటీకి యూరియా బస్తాలు రాక ఈ దుస్థితి దాపురించిందని గతంలో కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ఈ మండలానికి వచ్చి పోవడం జరిగిందని కానీ పరిస్థితి మాత్రం మారలేదన్నారు.వారు గణపురం మండలానికి వస్తే రైతులకు జరిగిన ప్రయోజనం ఏమిటో ఈరోజు జరిగిన పరిస్థితి అర్థం అవుతుందని, ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు స్వంత మండలంలో రైతులకు ఈ దుస్థితి దాపరించిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించకపోతే ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఎస్ఐని సన్మానించిన నాగులమ్మ ప్రెస్ క్లబ్



మల్లూర్, సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : నాగులమ్మ నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగులమ్మ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం కుమార్, జాయింట్ సెక్రటరీ గా మడుగురి నాగరాజు, కోశాధికారి జల్లారపు ప్రసాద్, ప్రెస్ క్లబ్ సభ్యులు చొప్పరి రాజయ్య, చొప్పరి రాజు, లింగన్న పేట శ్రీనాథ్, చింధం భాస్కర్ పాల్గొన్నారు.

## కర్రి నాగేంద్రబాబుని పరామర్శించిన సీతక్క



మంగపేట, సెప్టెంబర్ 22, సూర్య (మేజర్ న్యూస్):ఇటీవల ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు తండ్రి కర్రి నర్సయ్య తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సోమవారం నాగేంద్ర బాబుని మరియు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూల మాల వేసి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోకు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మరియు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు పదేళ్లే...ప్రజల గుండెల్లో చిరకాలం

### ఇదే నూకల సిద్ధాంతం

### రాజీ లేని రాజకీయాలకు రోల్ మోడల్

### తన చివరి శ్వాస వరకు పేదల కోసం బతికిన ప్రజా నాయకుడు నూకల నరేష్ రెడ్డి

### నేడు నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ

### మంత్రులు, ఎమ్మెల్యే లు రాక





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమని అందరివాడిగా పేరొందిన స్వర్గీయ నరేష్ రెడ్డి కీర్తి గడించాడు. రాష్ట్రస్థాయి ప్రజా నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగాడు అమరుడై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకులు నూకల నరేష్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా నివాళులర్పిస్తూ.సూర్య కథనం

## నరేష్ రెడ్డి సేవలు అజరామరం

ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే ఆయన లక్ష్యంగా వుండేది.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నూకల ఏనాడూ పేద ప్రజలను కులాల రూపంలో చూడలేదు.పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా కీర్తి గాంచారు. పేదలకు అండగా నిలబడి న్యాయం చేసిన ఆయన తన చివరి శ్వాస వరకు పేద ప్రజల కోసం బతికిన మహోన్నత వ్యక్తి గా పేద ప్రజల కంట కన్నీరు రాకుండా చూసిన నాయకుడు అనడం లో అతిశయోక్తి కాదు.స్నేహా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఈ ప్రాంత యువతకు ఎందరికో రాజకీయ వేదికై నిలిచి యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించి ప్రోత్సహించడం తో ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని బలోపేతం చేయడం లో సఫలీకృతుడయ్యాడు. స్ఫూర్తిగా నిలిచారు.పార్టీలకతీతంగా వ్యక్తిగత ఇమేజ్ తో ని లిచిన నాయకుడు అని వివరించారు. పేదవాడి కంట కన్నీరు తుడవటం మీద లక్ష్యంగా ఆయన రాజకీయ అడుగులు ఆలోచనలు వుండేవి పేద ప్రజల కోసం పరితపించిన ఆయన విధానాలు యువత కోరుకున్న విధంగా నాయకత్వాన్ని అందిస్తున్న పదవి అక్కర్లేదు ప్రజాసేవ చేయడమే తనకు ముఖ్యమని తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం గా అభిమానుల్లో ఉత్తేజం ఉరకలెత్తించారు.

## రాజకీయ ప్రస్థానం కొనసాగిందిలా

రాజకీయాలపై చెరగని ముద్రవేసిన నూకల నరేష్ రెడ్డి పేరు తెలియని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలపై చెరగని ముద్రవేసిన నూకల నరేష్ రెడ్డి 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తనదైన పాత్ర పోషించారు ఆయన. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో 2010లో కేసీఆర్తో కలిసి తన ప్రయాణాన్ని కొనసాగించిన ఆయన మారుతున్న రాజకీయ పరిస్థితుల దృశ్య గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కల నెరవేరకుండానే అనతి కాలం లో నే కన్ను మూశారు.

## కుటుంబ నేపథ్యం.!

నూకల నరేష్ రెడ్డి తల్లిదండ్రులు నూకల రఘునాథ రెడ్డి మనోరమ. భార్య రజినమ్మ, కుమారులు అనిరుద్ రెడ్డి, అభినవరెడ్డి. అభినవ రెడ్డి తన రాజకీయ వారసునిగా పురుషోత్తమయగూడెం సర్పంచ్ గా సేవలందించారు .ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకం గా ఉన్నారు.పురుషోత్తమయగూడెం లో జన్మించిన నరేష్ రెడ్డి వయసు 73 సంవత్సరాలున్న తనకు వ్యవసాయం అంటే చాలా మక్కువ. ఆయనకు తన సొంత గ్రామమైన పురుషోత్తమగూడెంలో 300 ఎకరాలు భూమి ఉంది. తన వ్యవసాయ క్షేత్రానికి 'ఏరువాక'అని కూడా పిలుస్తారు.

## నెరవేరని ఎమ్మెల్యే కల:

జనరల్ స్థానంలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ నూకలకు కాలం కలిసి రాలేదు.1989లో హైకమాండ్ టికెట్ ఇచ్చినప్పటికీ ఇక్కడి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆ టికెట్ రెడ్యానాయక్కు వెళ్ళింది. 1994లో నూకలకే టికెట్ కన్ఫామ్ అంటూ ప్రచారంలో జరిగింది. అయినప్పటికీ అధిష్ఠానం టికెట్ రెడ్యాకు ఇవ్వడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి రెండు స్థానంలో నిలిచాడు. 1999 టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత వర్ధన్నపేట నియోజకవర్గంలోని రాయపర్తి మండల జడ్పీటీసీగా 2000 నుంచి 2005 సంవత్సరం వరకు పదవిలో కొనసాగారు. అనంతరం 2009లో ఎస్టీ రిజర్వుడు కావడంతో పోటీలో పాల్గొనే పరిస్థితి లేకపోయింది. 2010 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి క్రియాశీలక పాత్ర పోషించారు. అనంతరం మారుతున్న రాజకీయ పరిణామాలు దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## నాలుగు దశాబ్దాల రాజీ ఎరుగని రాజీవుడు:

రాజకీయాల్లో గెలుపు ఓటమిలు ఏ విధంగా ఉన్నప్పటికీ రాజీ ఎరుగని రాజకీయ దురంధరునిగా అపర చాణిక్యుడిగా నూకల పేరు సంపాదించుకున్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయా అనుభవం కలిగిన నాయకుడిగా యువతను రాజకీయల్లోకి ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషించాడనే చెప్పాలి. ప్రస్తుతం ఆయన శిష్యులు ఎంతోమంది పదవులు అనుభవిస్తున్నారు.

## స్నేహా యూత్ ద్వారా యువతకు దగ్గరగా.

చదువు, క్రీడల పట్ల ఆసక్తి కనపరిచే యువతకు నూకల ఆపన్నహస్తం అందించేవాడు. ఇందులో భాగంగా స్నేహ యూత్ని స్థాపించి సేవా కార్యక్రమాలు కొనసాగించారు. దీని ద్వారా ఎంతోమందికి లబ్ధిచేకూరిందనే చెప్పాలి.డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన 1994లో డోర్నకల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికి పోటీ చేశారు.1999లో తెలుగుదేశం పార్టీలో చేరి ఎం ఎల్ ఏ అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రెడ్యానాయక్ చేతిలో ఓడిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు టీఆర్ఎస్లో చేరిన ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా టీఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జిగా కూడా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఆహ్వానంతో చేయి పార్టీలోకి వెళ్లారు. డోర్నకల్ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన గతించినా నిస్వార్ధ ప్రజా సేవకునికిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.బాగున్నారా అంటూ ఆత్మీయ పలకరింపు.కష్టమని పోతే కడుపు నింపే పంపేది.ఈ ప్రాంత ప్రజలు తమ కష్టం చెప్పుకుందామని తమ ఇంటికి పోతే మొదలు జేబులు చూసే నాయకులు ఉన్న ఈ రోజుల్లో బాగున్నారా అంటూ అత్మీయ పలకరింపుతో తమ స్వంత మనిషిలా తమలో ఒకరిగా ప్రజలు భావించేది.యోగక్షేమాలను తెలుసుకుని కడుపు నిండా అన్నం పెట్టించి పంపేది.అందుబాటులో లేకుంటే మహబుబాబాద్ లోని ఓ భోజన శాల టోకెన్లు ఇచ్చిపంపేదని ఆయన అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు.

## పోలీస్ కేసంటే నరేశ్ రెడ్డి సారే దిక్కు.

ఒకప్పుడు రాజకీయాలకు ఇప్పటీ రాజకీయాలకు చాలా తేడా వుండేదని స్ప ృష్ట మవుతోంది .గ్రామాల్లో రాజకీయ నాయకులు తమ ఆధిపత్యం కోసం అమాయక ప్రజలను రేవ్చగొట్టి వారి మధ్య తగాదాల అఘదాన్ని సృష్టించి తమ పబ్బం గడుపుకునేవారు.ఈ క్రమం లోనే తమ అధిపత్యాన్ని కొనసాగించుకునేందుకు ఆ తరుణం లో దిక్కు తోచని స్థితి లో నరేష్ రెడ్డిని ఆశ్రయించేవారు.ఆయన పోలీస్ అధికారులకు న్యాయం చేయండని చెబుతూనే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి సామాన్యులను ఇబ్బంది పెట్టొద్దని హెచ్చరిక చేసేవారు.ఇలా ప్రతి సామాన్యుల గుండెల్లో నిలిచి పోయారు.

నూకల మాటల్లో.

పదవి అయిదు లేకుంటే పదేళ్లే పదవి అయిదు లేకుంటే పదేళ్లే వుంటుందని ..ప్రజల గుండెల్లో చిరకాలం నిలవడమే తనకు సంతృప్తి నిచ్చిందని అనడం లో ఆయన అసలు సీసలైన నాయకత్వానికి నిదర్శనం గా రాజకీయాలకు రోల్ మోడల్ గా నిలిచారు.నేననుకుంటే..నా చెంతకే నామినేటెడ్ పదవి.వచ్చేదని ప్రజలు ఆశీర్వదించిన పదవి లో ఉండాలనికునే వారు.కాలం కలిసిరాకున్న ఉద్యమకారుని గా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయడం జరిగిందన్నారు.

## నేడు నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ

మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం స్టేజ్ సమీపంలోని ఏరువాక వ్యవసాయక్షేత్రంలో ఈనెల 23వ తేదీన స్నేహాయూత్ వ్యవస్థాపక అద్యక్షులు, దివంగత నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ ను మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎంపీ, మాజీ మంత్రులు, అనేకమంది ప్రముఖులు, పెద్దసంఖ్యలో ప్రజలు హాజరుకానున్నారు.

---



# కెటిపిపి లో దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

## కొలువుదీరిన దుర్గామాత

గణపురం,రూరల్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమ య్యాయిచీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగఢ ప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో కెటిపిపి దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంటు సూప రింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కెటిపిపి విద్యుత్ కేంద్రం లో దాదాపు 2 వేల మందికి పైగా ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని అన్ని కుటుంబాలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆడుతూ పాడుతూ విధులు నిర్వహించేలా క్షేమంగా ఉండేలా చూడాలని ఆ దుర్గాదేవి ని కోరుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్స్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఒక వెయ్యి 25 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా

సంక్షేమ పథకాల అమలులో దేశానికే రోల్ మోడల్ కాంగ్రెస్ ప్రభుత్వం

అభివృద్ధి కొరకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలి

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

కొంత మంది సంస్కారహీనులు రాజకీయంగా కాకుండా వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు

రెచ్చగొట్టి వివాదాలలోకి లగాలని చూస్తున్నారు

ఎంత రెచ్చగొట్టిన నేను వివాదల్లోకి వెళ్ళను



జఫర్ గడ్, సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ఎవరు ఎన్ని విమర్శలు చేసిన నా లక్ష్యం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతుకు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలం, ఐనవోలు మండలం గర్నేపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు సంబందించిన 56మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 56లక్షల 06వేల 496రూపాయల విలువగల చెక్కులను 36మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 09లక్షల 57వేయి 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం జఫర్గడ్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూగతంలో ఎమ్మెల్యే ఉన్న వ్యక్తి 15ఏళ్ళు అధికారపార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేయడం వల్ల నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాని తెలిపారు. 21నెలల కాలంలోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు తీసుకువచ్చానని, ఇంత పెద్ద మొత్తంలో





రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి నిధులు రాలేదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మనపై ఉన్న ప్రేమతో అడిగిన వెంటనే అభివృద్ధి పనులకు మంజూరు ఇస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నాని తెలిపారు. కొంత మంది సంస్కారహీనులు రాజకీయంగా కాకుండా వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులపైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం 3ఏళ్ళు ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంతో పాటు వర్ధన్నపేట, పాలకుర్తి, తుంగతుర్తి నియోజకవర్గాలలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనుల సవరించిన అంచనాలకు 1015 కోట్లు మంజూరు చేస్తూ పనులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలోని దంసా చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువు రిజర్వాయర్లు గా చేయడంతో మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు చేరే విధంగాకాలువల నిర్మాణం చప్పట్టనున్నట్లు తెలిపారు. అలాగే కొనాయిచలం దగ్గర 200కోట్లతో యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కాబోతుందని, అక్టోబర్ నెలలో పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. గిరిజన శాఖ ద్వారా నియోజకవర్గంలో తాండలకు బిటీ రోడ్ల నిర్మాణానికి 20కోట్లు మంజూరు అయ్యాయని అందులో భాగంగా జఫర్ గడ్ మండలంలో రెండు తాండలకు దాదాపు 3.50కోట్ల బిటీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.అలాగే నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలోని ఎస్సి కాలనీలలో 15కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ బి రాజేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూక్యా సురేష్, ఇల్లందుల బాబు, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం... చేయూత పింఛన్ల పెంపుకై పోరాడుదాం

**ఏం పేడులో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**



టేకుమట్ల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేయూత పింఛనుదారులకు పింఛన్ల పెంపు జరిగే వరకు చేయి చేయి కలుపుదాం చేయూత పింఛన్ల సాధన కోసం పోరాడుదామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని ఏం పేడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, టేకుమట్ల మండల ఇంచార్జ్ రామ్ రామ్ చందర్ మాదిగ ముఖ్య అతిథిగా గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వృద్ధులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు, కళ్ళు గీతా, చేనేత కార్మికులకు రెండు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయల వరకు, వికలాంగులకు నాలుగు వేల రూపాయల నుంచి ఆరు వేల రూపాయలకు పెంచుతానని ప్రగల్బాల్ పలికి అధికారంలోకి వచ్చాక చేయూత పింఛన్ల పెంపును మరిచారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత పింఛన్ల పెంపును విస్మరిస్తున్నాడనే ఉద్దేశంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత మూడు నెలల నుంచి వృద్ధులను,వికాలాంగులను, గీతా, చేనేత కార్మికులను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని అందులో భాగంగానే గ్రామపంచాయతీలో ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు. చేయూత పింఛన్ల పెంపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని రామ్ రామచందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎలుకటి నరసయ్య మాదిగ, పాల శంకర్ మాదిగ, బొల్లి పైడి మాదిగ, గ్రామంలోని వికలాంగులు వృద్ధులు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని చెరువులను గోదావరి జలాలతో నింపుతాం

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

### మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్



బచ్చన్నపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం అలింపురం గ్రామంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తపాస్పల్లి రిజర్వాయర్ నుండి సిద్దిపేటకు వెళ్లే గేట్లను పూర్తిగా మూసివేసి మన వైపు గేట్లను తెరిపించి గోదావరి నీటితో చెరువులను నింపేందుకు అధికారులకు ఆదేశాలిచారు. తపస్పల్లి రిజర్వాయర్ నుండి వచ్చిన నీటితో ఆలింపూర్ చెరువు నింపడం జరిగింది . దీంతో చెరువు ముత్తడి పడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని గుడి చెరువు లోకి నీరు వెళ్తున్నాయి అదేవిధంగా మండల కేంద్రంలోని అన్ని చెరువులు కూడా నింపాలని ప్రతాప్ రెడ్డి ఆదేశించారు ఈ సందర్భంగా ఆలింపూర్,మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు మరియు రైతులు చెరువుకట్ట వద్ద పుష్పార్చన చేసి గోదావరి జలానికి పూజార్పించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్, ఉపాధ్యక్షులు పర్వతంపాపయ్య,కొడవటూర్ దేవస్థానం కమిటీ డైరెక్టర్ మంతపూరి రాములు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డి,పరమేశ్వర్ ,నజీర్ జ్యోతి బైరయ్య,కాంగ్రెస్ నాయకులు క్రాంతి, కుమార్ గూడ రవీందర్ రెడ్డి , పొన్న శేఖర్, చెంచు సిద్ధులు, యాకుబ్ పాషా, గూడెం రమేష్ రెడ్డి,పారుపల్లి బాలయ్య, ఉండని సంపత్, శ్రీకాంత్, కుమార,నరసింహులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా




లింగాలఘనపురం సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య) : లింగాలఘనపూర్ మండలం నెల్లూట్ల లోని కే.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 67మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 67లక్షల 07వేల 774రూపాయల విలువగల చెక్కులను 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా.రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా.ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు మంజూరు అయిన పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పుని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత వహిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.గడిచిన 15ఏళ్లలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెడ్డ పేరు తెచ్చారని ఆరోపించారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకొన్న వారు ఈరోజు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. నేను ప్రజల



ముందు పెట్టిన అభివృద్ధి పనుల వివరాలలో ఏ పని మంజూరు కాలేదో నిరూపించాలని సవాల్ విసిరారు. ఎంత సేపు పనిలేని, పసలేని విమర్శలు చేసే వాళ్లకు ఎం చెప్పినా వేస్ట్ అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి అండగా ఉంటూ సహకారం అందించాలని కోరారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పుని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తొడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు.లింగాల ఘనపూర్ మండలంలో ఈరోజు ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు పారుతున్నాయని తెలిపారు. శ్రీరామ నవమి లోపు జీడికల్ రోడ్డు పనులు చేయడంతో పాటు జీడికల్ చెరువును గోదావరి జలాలతో నింపుతానని అన్నారు. లింగాల ఘనపూర్ మండల రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. లింగాల ఘనపూర్ మండలంలో గిరిజన శాఖ నుండి రెండు తాండలకు 4కోట్లతో బిటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజ కవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. 15కోట్లతో గ్రామ గ్రామాన సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం జరుగు తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్, ఎంపీడివో, అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మండల గూడ్స్ వాహన యూనియన్ కమిటీ ఎన్నిక



దంతాలపల్లి,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని శ్రీ ముత్యాలమ్మ గూడ్స్ యూనియన్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా సోమవారం నాగేశ్వర్, ఉపాధ్యక్షుడిగా జంగాల అర్జున్, ప్రధాన కార్యదర్శిగా అంగిరేకుల లింగన్న, కోశాధికారిగా దుంద్ర వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా బుర్ర వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు నాగేశ్వర్ మాట్లాడుతూ గూడ్స్ వాహన యూనియన్ బలోపేతానికి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నాడు.కార్యక్రమంలో కామరాజు, రాములు, ఉపేందర్,భాను పాల్గొన్నారు.

## భారాస నేతకు మాతృ వియోగం

### - నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



డోర్నకల్ సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ (సూర్య) డోర్నకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పోటు.జనార్ధన్ మాతృమూర్తి మృతిచెందగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట భారస మండల నాయకులు బిక్షంరెడ్డి,పాండునాయక్,బాలు,మోహన్,యశోధర్ జైన్,గౌస్, చంటి తదితరులు పాల్గొన్నారు

## మాతా శిశు ఆసుపత్రిలో శ్రమదానం

### - శ్రమదానం చేస్తే ఆరోగ్యం బాగుంటుంది






జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 22):- జనగామ పట్టణంలో పసరమాట్ల గ్రామంలో మాతా శిశు ఆసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం స్వచ్ఛతా హీ సేవ 2025 పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ డిస్టిక్ కోపరేటివ్ బ్యాంకు జనగామ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమం పసరమడ్ల మాత శిశు హాస్పిటల్ లో నిర్వహించి శ్రమదానం ద్వారా హాస్పిటల్ పరిసరాలను శుభ్రం చేసి డోజర్ ద్వారా పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సంతోషి మాతా, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, మరియు సిబ్బంది ఎస్బిఐ జనగామ జిల్లా మేనేజర్ మూర్తి, సి ఎఫ్ ఎల్ స్టాఫ్ బొమ్మకంటి అనిల్ గౌడ్, హాస్పిటల్ సూపరెంటెంట్ రాజలింగం, హెల్త్ సూపర్వైజర్ కాజా షరీఫ్, స్టాఫ్ నర్స్ లలిత, ఇందిరా సూపర్వైజర్ కుమార్ పాల్గొన్నారు

# లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**- భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు**
**- జర్పుల శ్రీను నాయక్ లంబాడీల ఐక్యవేదిక బయ్యారం మండల అధ్యక్షులు**



బయ్యారం, సూర్య, సెప్టెంబర్ 22. బయ్యారం మండల కేంద్రంలోని లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఉద్దేశించి భూక్య రవి నాయక్ మాట్లాడుతూ మన లంబాడాలు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఎస్టీ జాబితాలో చోటు సంపాదించి రిజర్వేషన్ అనుభవిస్తున్నారని, అసలు లంబాడాలు ఎస్టీ లే కాదని, వలస వాదులని, మన లంబాడాలను ఎస్టీ జాబితాలో నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాపురావు ఆదివాసీ సంఘాల నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, ఢిల్లీలో భారీ హైడ్రామా నడుపుతున్నారు. ఈ హైడ్రామాలో ఆదివాసీలకు రాష్ట్రంలో ఉన్న మిగతా అగ్రకుల రాజకీయ నాయకుల సపోర్ట్ ఉంది. మన లంబాడాలు తెలివిగా కష్టపడుతూ,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్న తీరును చూస్తూ ఓర్వలేని కొంతమంది రాజకీయ నాయకులు ఆదివాసులను, ఆదివాసీ సంఘాల నాయకులను ఉసిగొల్పి అన్ని విధాలుగా వారికి సపోర్ట్ చేస్తూ మనపై కుట్రకు వ్యూహరచన చేశారు. కాబట్టి ప్రియమైన మన లంబాడా ప్రజలారా మనం ఇదంతా చూస్తూ ప్రశ్నించకుండా, పోరాడకుండా ఉంటే మనం, మన జాతి బిడ్డలు, మన పిల్లలు, మన తరువాతి తరం తీవ్రంగా నష్టపోవడం ఖాయం. కాబట్టి మన తరువాతి తరం కోసం ఆలోచించండి, కదలండి..

ఈ నెల 28వ తేదిన లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జెఏసి ఆధ్వర్యంలో మానుకోటలో జరిగే లంబాడీల ఆత్మ గౌరవ ర్యాలీ భారీ సభలో పాల్గొని మన లంబాడీల ఐక్యతను చాటుదాం మన లంబాడీల జోలికి వస్తే ఏం జరుగుతుందో మనపై కుట్ర చేసే వారికి చూపిద్దాం మన తరువాతి తరం,మన బిడ్డల భవిష్యత్తును కాపాడుకుందాం. మన జాతి కోసం, జాతి బిడ్డల భవిష్యత్తు కోసం, మన ఇది మన కోసం జరిగే పోరాటం ఇది మన బిడ్డల భవిష్యత్తు కోసం జరిగే పోరాటం. మన మీద, మన జాతి అస్తిత్వం మీద, మన బిడ్డల బతుకుల మీద జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టడానికి చేస్తున్న పోరాటం... కావున లంబాడి సింహ గర్జన సభను జయప్రదం చేయండి ఈ కార్యక్రమంలో లంబాడి జేఏసీ నాయకులు బోడ రమేష్ నాయక్, అజ్మీర రూప్లా నాయక్, అజ్మీర కోటేశ్వరరావు నాయక్, ఆంగోతు రాంబాబు నాయక్, బానోతు సతీష్ నాయక్, సపావట్ మోహన్ నాయక్, బానోతు రాజు నాయక్, భూక్య లచ్చిరాం నాయక్, రవి నాయక్, సరి రామ్ నాయక్, శ్రీకాంత్ నాయక్, చంటి నాయక్, శేఖర్ నాయక్, మల్సూర్ నాయక్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మా ఉద్యమాలను నిరసన కార్యక్రమాలను ఆపలేరు

**జనగామ టౌన్ సెప్టెంబర్ 22మేజర్ న్యూస్ సూర్య** రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి రిజర్వేషన్ ఎస్టి జాబితా నుండి లంబాడీలను తీసేయాలని కుట్ర చేస్తున్న కొంతమంది గోండు, కోయ వాళ్లు రాజకీయంగా లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు అందుకొని ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా నిరసన కార్యక్రమం సందర్భంగా జనగామ జిల్లా జివియస్ అధ్యక్షులు, ఎల్‌జాక్ జిల్లా కన్వీనర్ కొర్ర రాజేందర్ నాయక్ ను అక్రమంగా ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి జనగామ జిల్లా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టులతో మా ఉద్యమాలను, నిరసన కార్యక్రమాలను ఆపలేరు. గిరిజన లంబాడీలపై కుట్రలు ఇలాగే జరిగితే రాబోయే రోజుల్లో లంబాడి సంఘాల నాయకులు, పార్టీలకు అతీ తంగా రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, లంబాడి బంజారా ప్రజలందరిని ఏకం చేసి ఏ ఎన్నికలు వచ్చినా ప్రభుత్వానికి తప్పకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం. అరెస్ట్ అయిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయ కులు కనకరాజు నాయక్, టి జి వి ఎస్ సురేష్ నాయక్ తదితరులను అరెస్టు చేయడం జరిగింది.



# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా సోమవారం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. హారిక మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. ప్రదీప్ రెడ్డి, డా. మౌనిక, వైద్య సిబ్బంది చక్రధర్, రాజయ్య, జ్యోతి, రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ రెహమాన్**



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): విష జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డా. రెహమాన్ అన్నారు. సోమవారం రంగయ్యపల్లి గ్రామంలోని కాష కాలనీలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం గ్రామంలో డ్రై డే కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# అమ్మవారిని దర్శనం చేసుకున్న మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్



జనగామ టౌన్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణంలో కనకదుర్గదేవి శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు పురస్కరించుకొని రైల్వే స్టేషన్ దగ్గర ఉప్పలమ్మ గుడి మరియు అంబేద్కర్ కాలనీ బొడ్రాయి దగ్గర అయ్యగారు పవన్ శర్మ కక్రీపాయింట్ శ్రీనివాస్ ఎండి అజ్జు భాయ్ వీరందరి ప్రత్యేక ఆహ్వానం మేరకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ అమ్మవారిమండపాల దగ్గరికి వెళ్లి కొబ్బరికాయ కొట్టి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

## - యూరియా పంపిణీ పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు



శాయంపేట, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపకం విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నానో యూరియా వాడకం దానివల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. రైతులకు అవసరం ఉన్నంతవరకే యూరియా పంపిణీ చేయబడుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సిబ్బందికి పంట నష్ట నమోదు, రైతు రిజిస్ట్రేషన్, యూరియా కూపన్ జారీ చేయడంలో తగు సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి, టెక్నికల్ ఏవో కె కమలాకర్, పరకాల ఏవో శ్రీనివాస్, ఏఈఓ అర్చన, రైతులు పాల్గొన్నారు.



# బాలా త్రిపుర సుందరి రూపంలో "భద్రకాళి దేవి"



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం భద్రకాళీ అమ్మవారిని బాలా త్రిపుర సుందరి రూపంలో అర్చకులు అలంకరించారు. ముందుగా వీరభద్ర స్వామివారికి అభిషేకం నిర్వహించిన అర్చకులు కలశ స్థాపన, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, చతుషష్టి సహిత లలిత సహస్రనామ పారాయణం, చతుర్వేద పారాయణ నిర్వహించారు. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్‌శర్మ, సందీప్ పాల్గొన్నారు.

# రక్తహీనతపై అవగాహన సదస్సు

## - బాలికలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ టీచర్





కొడకండ్ల,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్విహిస్తున్న పోషణ మాస కార్యక్రమంలో మండలం లోని రామవరం గ్రామంలో 4వ అంగన్వాడీ సెంటర్లో కిషోర బాలికల రక్తహినత పై అవగాహన మరియు,లోపాలను అరికట్టటానికీ పై అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బాల్నె రేణుక దేవి మాట్లాడుతూ ఆకుకూరలు, కురగాయలతో బతుకమ్మ ను పేర్చి, ఆకుకూరలు అవి తింటే రక్తం ఎదగుదల కల్గుతుందనీ ముఖ్యంగా కిషోర బాలికలు పౌష్టిక ఆహరం తీసుకోవాలి అని వివరించారు.

# దుర్గామాత నవరాత్రి ఉత్సవం



**హసన్పర్తి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య)** హసన్పర్తి చత్రపతి కాలనీలో వందేమాతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం భవానీ మాత పూజా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గురుమూర్తి లావణ్య లతా శివకుమార్ దంపతులు, ఉమా భారతి, శివ కళ్యాణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ బాగుండాలని భక్తిశ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేటి సత్యం ప్రకాష్, సత్తూరి సంతోష్, వందేమాతరం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు





పాలకుర్తి సెప్టెంబర్22 మేజర్ న్యూస్ (సూర్య ) పాలకుర్తి క్రాంతి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మండలంలోని శాంతి నగర్ చెందిన క్రాంతి యూత్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం క్రాంతి యూత్ సభ్యులు దుర్గ మాత ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారు కొలువుదిని మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా, యువతకు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తెలుస్తాయి.ఈ ఉత్సవాల ద్వారా, ప్రజలు భక్తి, సంప్రదాయం సంస్కృతిని స్ఫూర్తిగా తీసుకుంటారు క్రాంతి యుత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యుత్ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గమాత నవరాత్రి ఉత్సవాలు



బచ్చన్నపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నవదుర్గ యూత్ సభ్యులు దుర్గ మాత ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారు కొలువుదిని మొదటి రోజు బాలా త్రిపుర సుందరి నవదుర్గ యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా, యువతకు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తెలుస్తాయి.ఈ ఉత్సవాల ద్వారా, ప్రజలు భక్తి, సంప్రదాయం సంస్కృతిని స్ఫూర్తిగా తీసుకుంటారు నవదుర్గ యుత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ యుత్ సభ్యులు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో ?

- ఉప్పొంగి ప్రవహిస్తున్న పాలేరు వాగు
- పెద్దముప్పారం గ్రామానికి రాకపోకలు బంద్









దంతాలపల్లి, సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం ఎప్పుడో అని పెద్దముప్పారం గ్రామ ప్రజలు కోరుతున్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల రేపోని, రామానుజపురం, వేములపల్లి గ్రామాల సరిహద్దుల నుండి వెళ్లే పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. పెద్దముప్పారం గ్రామానికి దంతాలపల్లి మండలకేంద్రం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్లరాదని అధికారులు సూచించారు. పెద్దముప్పారం గ్రామ శివారులోని పాలేరు వాగు ఉప్పొంగి పొంగిపొర్లుతుంది. దంతాలపల్లి మండలకేంద్రానికి వెళ్ళడానికి వాగుపై చిన్న బ్రిడ్జి ఉన్నది. భారీ వర్షం వస్తే బ్రిడ్జి పై నుండి వాగు ప్రవహించడంతో రాకపోకలు బందు అవుతున్నాయి. మోస్తారు నుంచి భారీ వానలు కురిస్తే ఇక అంతే సంగతులు రాకపోకలు బంధు. ఇది ప్రతి సంవత్సరం వానకాలంలో సాధారణంగా మారింది. ఇక్కడ హై లెవెల్ వంతెన నిర్మించి తమ కష్టాలను తీర్చాలని పెద్దముప్పారం గ్రామంలోని ప్రజలతో పాటు ఇటుగా వెళ్లే వాహనదారులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. కుమ్మరికుంట్ల గ్రామంలో కూడా రైతులు, ప్రజలు వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నపుడు నానా ఇబ్బందు పడుతున్నారు. గ్రామ రైతులకు వేములపల్లి శివారులో వ్యవసాయ భూములు ఉన్నాయి. పనుల నిమిత్తం వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్ళవలసిన వస్తుంది. ఇక్కడ కూడా బ్రిడ్జిని నిర్మించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

**హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి**
**గ్రామస్థుడు ఈదురు శ్రీనివాస్**

చిన్నపాటి వర్షానికే పెద్దముప్పారం గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగు పొంగి పొర్లుతూ రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. నిత్యావసర సరుకుల కొనుగోలు కొరకు మండల కేంద్రానికి వెళ్లాలన్నా, పొలాల్లోకి వెళ్లాలన్న గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . భారీ వర్షం పడితే పాలేరు వాగు ఉప్పొంగుతూ ప్రమాదకరంగా మారుతుందని, ప్రభుత్వాలు మారినా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మాత్రం మోక్షం కలగట్లేదని, గత ప్రభుత్వ ఆయాంలో దంతాలపల్లి పెదవుపారం మధ్యలో పాలేరు వాగు పై రూపాయలు 8 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయినా పనులు ప్రారంభించకపోవడంతో వానకాలంలో లోలెవల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహించి రాకపోకలకు బందు అవుతున్నాయి. వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



## - గుడిపెల్లి రమేష్ రెడ్డి

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 22 : తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని గుడిపెల్లి రమేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఎంగిలి పువ్వు బతుకమ్మతో వేడుకలు మొదలై సోమవారం అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమిలో జరుపుకున్నారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ సందర్భంగా గుడిపెల్లి లావణ్య మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ వాసులకు ఓ ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. ప్రపంచంలో ఏడా లేనివిధంగా పూలను పూజించే ఏకైక పండుగ ఒక తెలంగాణలో మాత్రమే కనిపిస్తుందని అన్నారు. ఎంతో విశిష్టత ఉన్న బతుకమ్మ సంబరాలు ఐక్యత స్ఫూర్తిని చాటేలా అన్ని వర్గాల వారు జరుపుకోవాలని, ఈ తొమ్మిది రోజుల పాటు జరిగిన ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు. మొదటి రోజు నుండి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# కొలువుదీరిన దుర్గామాత



తరిగొప్పుల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య  తరిగొప్పుల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి ఆదివారం రోజు సాయంత్రం దుర్గామాత ఆగమన వేడుకలను  దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో అట్టహాసంగా  డబ్బు సప్పులు మేళ తాళాలు భజనలతో వేడుకలను నిర్వహించారు సోమవారం రోజున అర్చకులు చెప్పాల సతీష్ శర్మ  ఆధ్వర్యంలో వేదమంత్రాలతో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్టించారు నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి  గా అమ్మవారు దర్శనమిచ్చారు కార్యక్రమంలో  అర్చకులు సోమేశ్వర శర్మ  బృంగి శివాజీ దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వాహకులు శ్రీకాంత్ శ్రావణ్ మహేందర్ సతీష్ రాకేష్  రాజు  రంజిత్ వేణు అర్జున్ అఖిల్  భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాస మహొత్సవాలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య..   చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున అంగన్వాడీ టీచర్  విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎన్ఎం రమాదేవి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి లో అందించే ఆహారం తల్లికి బిడ్డకు  అధిక పోషకాలు కలిగి ఉంటాయన్నారు. ఆకుకూరలో ఐరన్ క్యాల్షియం ఉంటాయని  తల్లులకు, గర్భవతులకు పోషకాహారం ప్రాధాన్యత గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు , బి. రజిత, ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, ఆశా రాజమణి,నవీన్ల లత, మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు,పిల్లలు పాల్గొన్నారు.

# మహా అన్నదానం



హసన్పర్తి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య) అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హన్మకొండ జిల్లా కమిటీ వారి అధ్వర్యములో అయ్యప్ప స్వామి వారి ఉత్తరా నక్షత్ర జన్మదినం  సందర్భంగా కేయు కూడలిలో సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కార్పొరేటర్ సిరంగి సునిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో రాష్ట్ర జోనల్ కార్యదర్శి కంకటి సాగర్ గౌడ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బయన సంతోష్ కుమార్, కార్యదర్శి పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, ట్రెసరర్ సుధర్షన్,  పిఆర్ఓ గంగారపు బాలరాజు,  వాలంటరీ కమాండెంట్ అగపాటి అజయ్ కుమార్ గౌడ్,కొంద శ్రీనివాస్, జితేందర్ గురుస్వామి, దుశెట్టి భాస్కర్ స్వామీ, ప్రమోద్, ఆగపాటి మనిందర్, ఆచర్యా వెంకటేశ్వర్లు గురుస్వామి, ఈసీ సభ్యులు, అయ్యప్ప భక్తులు తధితరులు పాల్గొన్నారు.

# జర ఇల్లు భద్రం

## - పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి



పాలకుర్తి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు,ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్,సెక్యూరిటీ గార్డ్,సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళు న్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్,ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళు న్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయాలనీ ఆయన అన్నారు.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభమని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడి దాడిపై కేసు నమోదు



## - ఎస్ఐ తిరుపతి

బయ్యారం, మేజర్. సూర్య, సూర్య సెప్టెంబర్ 22. మండల కేంద్రంలోని ఆదివారం బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి పై దాడి కేసులో మాజీ సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి,వెంకట పతి, తిరుమల చంద్రారెడ్డి, మండ నాగరాజు, వేల్పుల శ్రీనివాస్ పై. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మండలంలో శాంతిభద్రతల దృష్ట్యా సోషల్ మీడియాలో వ్యక్తి గత దూషణలు ఇష్టానురీతిలో పోస్టులు పెట్టి వ్యవహరించడం మంచిది కాదని, సోషల్ మీడియాపై పోలీసులు నిఘా పెట్టడం జరిగిందని అనుచితంగా ప్రవర్తిస్తే,ఎంతటి వారినైనా వదిలేదని శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. టౌన్ అధ్యక్షుడు దాడి పై మండల కాంగ్రెస్ నాయకులు ఖండన. ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడిపై భౌతిక దాడులు చేయడం హేయమైన చర్య మాజి ఎంపిటిసి సనప సోమేష్ , కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్. పార్టీలోనే ఉంటూ, ఇతర పార్టీలకు సహకరించుకుంటూ, స్వంత పార్టీ నేతలను విమర్శలు చేసి ,దాడులు చేసి పైశాచిక ఆనందం పొందాలని చూస్తే ,ఊరుకునేది లేదని తెలిపారు. .ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారని, ఇలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ,లేనియెడల రాబోవు రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదంలో కి వెళ్లే అవకాశం ఉందని అన్నారు.ఇలాంటి వారితో మండలంలో అశాంతి నెలకొనే అవకాశం ఉందని,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడప సోమేష్ మండల సర్పంచ్ లు ఫోరం అధ్యక్షుడు పోలబోయిన వెంకటేశ్వర్లు ఇతర మాజి గ్రామ సర్పంచులు, నాయకులు తొట్టి అశోక్, పత్తిని రామ్మూర్తి, కోడి అరుణ్ ,గంగావతు గోపాల్,బొల్లి వెంకటకృష్ణ, భూలోత్ కిషన్, మాజీ సర్పంచ్ లు వీరభద్రం, రమేష్ , ప్రసాద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడి పెన్ను మరియు టవల్ కొనుగోలు చేసిన ముస్లిం భక్తుడు



కొడకండ్ల సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) గురువుకు గురుభక్తిగా కానుకను సమర్పించిన ఎండి అసిఫ్ కొడకండ్ల మండల కేంద్రంలోని హనుమాన్ యూత్, స్నేహయూత్ వినాయకుని మండపాలు వద్ద నవరాత్రులు పూజలు చేసిన తర్వాత మండపాల వద్ద నిర్వాహకులు, ఏర్పాటు చేసినటువంటి వివిధ వస్తువులను వేలంపాట వేయగా వాటిని ఎలాగైనా నేను దక్కించుకొని నారాజకీయ గురువైనటువంటి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఎలాగైనా అందివ్వాలనే,దృఢ సంకల్పంతో పోటీలో పాల్గొని మొదటి నుండి చివరి వరకు పాట పాడి వాటిని దక్కించుకొని, ఆదివారం గురువుకి అందివ్వడం జరిగింది.

# గుమ్మడీవెల్లిలో పర్యటించిన మాజీ జడ్పీటీసీ





లింగాలఘనపురం సెప్టెంబర్ 22 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలగణపురం మండలం గుమ్మడివెల్లి గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి ఇటీవల అనారోగ్య సమస్యతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కత్తుల శ్రీనివాస్ రెడ్డి గారిని పరామర్శించారు.గుమ్మడివెల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మానోజు విశ్వనాథం ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా నేడు వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ దండిగ ఎల్లయ్య,పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

## - పెద్దూరి వెంకటేశ్వర్లు



నెల్లికుదురు సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) వాలంటీర్లు సీజనల్ గా సంభవించే వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొనిఆరోగ్యంగాఉండాలనిప్రభుత్వ జూనియర్ కళాశాలజంతుశాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలో నిరామన్నగూడెంలోప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 3వ రోజున సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు వాలంటీర్లువ్యాయామంచేసి, 9 నుండి 11:30 గంటల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి మరియు బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.అనంతరంజంతు శాస్త్ర అధ్యాపకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులను కలగజేసే దోమలు పెరుగుతాయని కావున నీటి నిల్వలను లేకుండా జాగ్రత్తపడాలనిఅన్నారు.సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. వాలంటీర్లు సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్వాలంటీర్లు ఐశ్వర్య,నవ్య, సంగీత, యమున, అఖిల,పవన్,అఖిల్,చరణ్,నవీన్,విశాల్, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వేల కాంగ్రెస్ నేతల్లో అంతర్ మదనం ?

- ఒకవైపు యూరియా అందక రైతుల ఆగ్రహం మరోవైపు ప్రతికూల పరిస్థితులు
- గ్రూపు విభేదాలతో విభేదించి కొందరు నేతలు టీఆర్ఎస్ లో చేరిక
- యూరియా కోసం రైతుల వ్యాపారస్తుల దోపిడీ పట్టించుకోని అధికారులు
- కాంగ్రెస్ నుండి బరిలోకి దిగేందుకు జంకుతున్న నాయకులు



నడి కూడా సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య గతం నుండి కాంగ్రెస్ పార్టీకి సొంత నాయకుల గ్రూపు తగాదాల మూలంగా పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల్లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పై పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉండడం గ్రామాలలో టిఆర్ఎస్ నాయకులపై వ్యతిరేకత మూలంగా కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేసింది. దాంతో తమ భవిష్యత్తు బాగుంటుందని ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటికీ కాంగ్రెస్ నేతలలో తమ గుర్తింపు అందడం లేదని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. అంతర్గత చర్చల సందర్భంగా కాంగ్రెస్ నేతలు తమకు ఆశించిన నామినేట్ పదవులు రావడంలేదని పూర్వం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా మోసి గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎదురైన వేధింపులు పోలీస్ కేసులు ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయి అనేక ఇబ్బందులకు గురి అయ్యామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకు వస్తే తమ సమస్యలు పరిష్కారం అయితేనే ఆశించిన కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవులు రాకపోవడం రాబోయే కాలంలో సైతం తమకు గుర్తింపు లభించలేదని ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో వచ్చిన నాయకులకు ప్రాధాన్య లభిస్తుందని ఆవేదనతో నడికుడ మండలానికి చెందిన ఒక కాంగ్రెస్ నేత పరకాల మండలానికి చెందిన మరో కాంగ్రెస్ నేత ఇటీవల కాలంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరడం రాజకీయంగా కలకాలం సృష్టించింది. కొద్ది రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరగడం అధికారులు అందుకు పూర్తిగా ఏర్పాటు చేయడం కొద్దిరోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ప్రచారం నేపథ్యంలో యూరియా కొరత కాంగ్రెస్ నేతలను తీవ్రంగా ఆవేదనకు గురిచేస్తుంది. దాంతో కొందరు కాంగ్రెస్ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచేందుకే జంకే పరిస్థితి నెలకొందని లక్షలు డబ్బులు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి వస్తుందని రైతుల వ్యతిరేకత తమకు ప్రతికూలంగా ఉంటే నష్టపోవాల్సి వస్తుందని అంతర్గతంగా ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. ఇప్పటికే పరకాల కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులు ఉండడం నూతనంగా మరో గ్రూపు ఏర్పాటు కావడం పూర్వం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలకు ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతలకు మధ్య గ్రామాల్లో గొడవలు జరగడం తెలిసిందే.గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత ఉండడం ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు మానుకొని పట్టణానికి యూరియా బస్తాల కోసం వెళ్లినప్పటికీ కొందరికి యూరియా లభించకపోవడం రైతులు కాంగ్రెస్ పై ఆగ్రహంగా ఉన్న సమయంలో యూరియా అక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందడం కొందరు అధికారుల సహకారాలతో యూరియా బ్లాక్ మార్కెట్ తరలించడం రాజకీయ పార్టీ నేతలు పరపతి ఉన్న నాయకులకు యూరియా పదుల సంఖ్యలో లభించడం సామాన్య రైతులకు ఒక యూరియా బస్తా దొరకని పరిస్థితి నెలకొనడంతో తాము పండిస్తున్న పంటలను కాపాడుకునేందుకు 270 రూపాయలకు లభించవలసిన యూరియా బస్తాలు 350 నుండి 400 వరకు బ్లాక్ మార్కెట్లో కొనుక్కొని పంటలను కాపాడుకుని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిరంతరం అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ పై సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పటికీ అధికారుల తీరులో మార్పు రావడంలేదని రైతులు విమర్శిస్తున్నారు. నడికుడ మండలంలోని రైతులు యూరియా కొనుగోలు కోసం సమీపంలోని పరకాల పట్టణానికి నిరంతరం వెళ్తుంటారు యూరియా పంపిణీ కేంద్రాలైన ప్రాథమిక సహకార సంఘం వద్ద భారీ క్యూ లైన్ లో ఉన్నప్పటికీ యూరియా బస్తా దొరకకపోవడంతో ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయిస్తుండగా వారు యూరియా తోపాటు కాంప్లెక్స్ పొటాష్ గుళికలు తదితర వస్తువులను లింకు పెట్టి అమ్మడం అది రైతుకు ఈ పరిస్థితిలో అవసరం లేనప్పటికీ యూరియా కోసం తప్పనిసరిగా కొనుగోలు చేయడంతో భారీ స్థాయిలో నగదు చెల్లించవలసి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. పంపిణీలో అక్రమాలు భారీ స్థాయిలో జరుగుతున్నాయని నిరంతరము ఫిర్యాదులు వచ్చినప్పటికీ పట్టించుకున్న అధికారి ప్రజా ప్రతినిధులు లేరని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ అధికారుల సహాయ సహకారాలతో యూరియా పంపిణీలు అక్రమాలు అధిక ధరలు వసూలు పరకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని రైతులు విమర్శిస్తున్నారు.పరకాల ప్రాంతంలో వ్యవసాయ శాఖ అధికారి ఒకరు గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒకే ప్రాంతంలో పనిచేయడం అతనిపై అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ అధికారి రైతుల పక్షాన పని చేయవలసి ఉన్నప్పటికీ వ్యాపారస్తుల కు కొమ్ముకాస్తున్నడని రైతులు రైతు సంఘాల నేతలు ఆరోపణలు చేస్తున్నారు. పరకాల ప్రాంతంలో యూరియా పంపిణీలు అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చినప్పటికీ పట్టించుకున్న నాధుడే కరువాయాడని పలువురు విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో యూరియా పంపిణీ సమస్యలపై ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చర్ల ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడం రైతులు చేస్తున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు యూరియా ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేశామని మార్పు కోసం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపు లేకపోవడంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడుతుందని గ్రామాలలో పర్యటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి రైతులు తమ సత్తా చూపించాలని పిలుపునివ్వడం చర్చనీయాంకంగా మారింది. గత రెండు రోజుల క్రితం నడికుడి మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన రైతు వరికోల్లో యూరియా బస్తా కోసం వచ్చి యూరియా టోకెన్ తీసుకొని వెళుతున్న క్రమంలో ఆర్టీసీ బస్సు రైతు బైకులు ఢీకొట్టడం ఆయన తీవ్ర గాయాలు కావడం హనంకొండ ని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడం ఆ రైతును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పులిగిల్ల గ్రామానికి యూరియా బస్తాలు వరికోల్ లో టోకెన్ ఇవ్వడం ఏందని పలువురిని ఆలోచింప చేస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరడం మాత్రం పరకల్లో చర్చ నియాంశంగా మారింది. నడి కూడ మండలం తో పాటు సమీపంలో గల పరకాల పట్టణంలో యూరియా పంపిణీ సమస్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించనున్నాయా లేక కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పనిచేస్తాయా అని తెలియాలంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడవలసింది.

## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



నెల్లికుదురు సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారంమండలంలోని మదనతుర్తిగ్రామంలోయంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతనుప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విగ్రహ దాతగామంగి వెంకటయ్య, పద్మదంపతులు నిలిచిప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోయూత్ సభ్యులు శ్రీకాంత్,వెంకటేష్, ప్రకాష్,గణేష్,శ్రీవన్,ముఖేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి





కొడకండ్ల,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల,మండలం గిర్నితండా,మొండ్రాయి గ్రామంలో భుక్య మంగ్త్య,ను మరియు జిబితండ బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోత్ భాష, తండ్రి పంతు మరణించారుఅని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.మరియు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాంజీ భార్య లక్ష్మి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా, కొడకండ్లమండల కేంద్రం లో శివరాత్రి సోమయ్య, తండ్రిఎల్లయ్య పరామర్శించారు. మరియుఏడునూతల గ్రామం లో చెన్నబోయిన రాములు,తోమాల యాదగిరి స్వామి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకుని ఆయా గ్రామాల వారిగా బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పినరాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లితో జిల్లా , మండల పలు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

సూర్య
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

# ప్రజలు మన్ననలు పొందుతున్న 108,102 సిబ్బంది

- ప్రజల ప్రాణాలను కాపాడటంలో ముందు వరుసలో 108 సిబ్బంది
- అంబులెన్స్ ల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ శ్రీనివాస్





కమలాపూర్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న 108, 102 అంబులెన్స్ లను హనుమకొండ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని పలు రికార్డులను, పరికరాల పనితీరును పరిశీలించారు. జనవరి నుండి సెప్టెంబర్ నెల వరకు 108 సిబ్బంది 951 మంది ప్రజల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ఎడైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. 102 అంబులెన్సు ద్వారా 3102 మందిని గర్భిణీలను తరలించినట్లు తెలిపారు. మండల ప్రజలకు అందుతున్న సేవల పట్ల మరియు సిబ్బంది పనితీరుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ సిబ్బంది అప్రమతంగా ఉండాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, కాల్ వచ్చిన వెంటనే బయలుదేరి ప్రాథమిక చికిత్స అందిస్తూ హాస్పిటల్ కి తరలించాలని తెలిపారు. సిబ్బంది ఈ ఎం టీ బండ ఉపేందర్, పైలట్ కుమారస్వామి, 102 కెప్టెన్ జగదీశ్ పాల్గొన్నారు.

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

- జనగామ పట్టణ మరియు మండల ప్రజలకు జనగామ పోలీస్ వారి విజ్ఞప్తి



జనగామ టౌన్ సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలుఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ సెక్యూరిటీ గార్డ్ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండిమీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళు _న్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం చాలా సులభం జరుగుతుంది

# కర్మయోగి కార్యక్రమం పై అవగాహన

## - మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి

దంతాలపల్లి,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో కర్మయోగి కార్యక్రమం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం మిషన్ కర్మయోగి ఆది కర్మయోగి అభియాన్ అనే రెండు కార్యక్రమాలను ప్రారంభించిందని,మిషన్ కర్మయోగి అనేది పౌర సేవకుల సామర్థ్యాలను పెంచడానికి, ప్రభుత్వ పాలన మెరుగుపరచడానికి, ఆది కర్మయోగి అభియాన్ అనేది గిరిజన నాయకులను అధికారులను ప్రోత్సహించడం ద్వారా గిరిజన ప్రాంతాలలో ప్రతి స్పందనాత్మక పాలన బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిందని అన్నారు. ఏడు శాఖల సమన్వయంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయా ప్రాంతాల్లో విద్య,వైద్యం,మౌలిక వసతులు కల్పించే విధంగా ఉంటుందని,ముఖ్యంగా గిరిజన కార్మికులకు శిక్షణ ఇవ్వడం,సంక్షేమ పథకాల అమల్లో సామర్థ్యాన్ని పెంచడం,గిరిజన నాయకులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





దంతాలపల్లి,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అమ్మవారు స్వర్ణ కవచాలంకృత,శైలపుత్ర దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు అందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం గణపతి హోమంతో ప్రారంభమైన పూజలు సాయంత్రం 8 గంటలకు ముగుస్తాయని తెలిపారు.

# శ్రీ సోమేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరణలో చండిక అమ్మవారు



పాలకుర్తి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్ శర్మ, మత్తగజం నాగరాజు, దేవగిరి శ్యామ్ కుమార్ సిబ్బంది, పాల్గొన్నారు.

# విష జ్వరాలపై మెడికల్ క్యాంప్





లింగాలఘణపురం సెప్టెంబర్ 22 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామం దళిత కాలనీలో లింగాలఘణపురం కెవిపిఎస్ ఆధ్వర్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగు విష జ్వరలు వస్తున్నందున మెడికల్ క్యాంప్ నిర్వహించి దళితులకు, ఇతర కులాలకు మెరుగైన వైద్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తూటి వేవదనం, దేవాదాయ శాఖ అధ్యక్షులు గండి కరుణాకర్, కార్యదర్శి నక్క మంజుల, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 44వ రాష్ట్ర స్థాయిషూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్న 33 జిల్లాల టీంలు

## - షూటింగ్ బాల్అసోసియోషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్



నెల్లికుదురుసెప్టెంబర్ 22 మేజర్ న్యూస్( సూర్య) క్రీడలతో విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలు మెండుగా లభించి బంగారు భవిష్యత్కు బాటలు వేస్తాయని షూటింగ్ బాల్ అసోసియోషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా షూటింగ్ బాల్ అసోసియోషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 44వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలిక షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ముందుగా 33 జిల్లాల క్రీడాకారులు మార్చ్ ఫాస్టుతో



అందించిన గౌరవవందనం స్వీకరించారు. అనంతరం షూటింగ్బాల్అసోసియోషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీహెచ్ ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంబోత్సవ సమావేశంలో షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ జిత్జ్
కుమార్తో కలిసిమాట్లాడుతూ క్రీడలతో దేహదారుద్యం పెరగడంతో పాటు' స్నేహబావంపెంపొందుతుందన్నారు. క్రీడాకారులు తమ ఎంచుకున్న క్రీడపై మక్కువను పెంచుకునిఉన్నతస్థాయిలో ఉన్న క్రీడాకారులను

తెలిపారు. పోటీల్లో రాష్ట్రం మొత్తం నుండి 33 జిల్లాల నుండి బాలబాలికల టీఎంలు వేర్వేరుగా మొత్తం 66 టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడలు మూడు రోజుపాటు కొనసాగుతాయని, ప్రతీ ఒక్కరు ఈ పోటీలుజయప్రదం కావడానికి కృషి చేయాలని అన్నారు.రాష్ట్రస్థాయి పోటీలు మన జిల్లాలో నిర్వహించడం అందులోను మారుమూల మండలంనెల్లికుదురులో నిర్వహించడం గర్వించదగిన విషయమని,ఈఘనత మున్మాటికి షూటిబాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్




ఆదర్శంగా తీసుకుని శక్తివంచన లేకుండాకృషిఅంతర్జాతీయ స్థాయికి ఎదుగాలని తెలిపారు. చైనా, జపాన్ తదితర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో క్రీడల్లో కొంతవెనకబడిఉన్నదని,ఇప్పుడిప్పుడే మన దవేశం, రాష్ట్రం క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తు ముందుకు తీసుకెళ్తున్నట్లు

ఐలయ్యకు దక్కుతుందని అన్నారు.అనంతరం షూటింగ్ బాల్ పోటీల జెండాను ఆవిష్కరించి రాష్ట్రస్థాయి 44వ చాంపియన్షిప్ పోటీలను టాస్ వేసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ. రాందాస్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గోపాలం, జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అత్యవసర సమావేశం



జనగాం జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్):- తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దారిపల్లి చంద్రమండ ఆదేశాల మేరకు జనగామ జిల్లాలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి రామన్న తాంద్ర సభ అధ్యక్షులుగా వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగంటి కాలేబ్, జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ 14 రంగాల కార్మికులు ఉద్యమిస్తేనే ఈ యొక్క సంక్షేమ పథకాలు అమలకు వచ్చాయి ఈరోజు మన పోరాట ఫలితం సీఎం రేవంత్ రెడ్డి ప్రమాద శాతం మరణించిన కార్మికుడికి 10 లక్షల ఇన్సూరెన్స్ హామీ ఇచ్చారు అదేవిధంగా సాధారణంగా మరణించిన కార్మికునికి గతంలో లక్ష 30 వేల రూపాయలు ఉంటే ఈరోజు 2 లక్షలు ఇవ్వడం జరుగుతుంది. పూర్తి అంగవైకల్ అయిన కార్మికునికి గతంలో రెండు లక్షల 50 వేల రూపాయలు ఉంటే 5 లక్షల చేశారు మామూలుగా యాక్సిడెంట్ అయిన కార్మికునికి గతంలో ఏమీ లేకుండే ఈరోజు300000 ప్రకటించారు నాలుగు హామీలు నెరవేర్చుకున్నాం ఇంకా నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిందిగా 59 సంవత్సరాలు నిండిన కార్మికుడి కార్డు తొలగిస్తున్నారు కాబట్టి కార్డు బతికినంత

కాలం కొనసాగించాలి 50 సంవత్సరాలు దాటిన కార్మికునికి 5000 రూపాయలు పించని సౌకర్యం కల్పించాలి బోడు నుండి ఈ ఎస్ ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి ప్రభుత్వం దానితోపాటు కార్మికునికి హెల్త్ కార్డు ఇవ్వాలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు బోర్ కు చైర్మన్ ఉన్నారు ఈరోజు తెలంగాణ వచ్చిన తర్వాత వెల్ఫేర్ బోర్డు కు చైర్మన్ లేదు కాబట్టి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వెల్పర్ బోర్డు కు చైర్మన్ నియమించాలీ మా రాష్ట్ర అధ్యక్షులు దరిపెలి చంద్రమన్న ని చైర్మన్గా నియమించాలి నియమిస్తేనే కార్మికులకు న్యాయం జరుగుతుంది, బోగస్ కార్డులను తక్షణమే రద్దు చేయాలి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాసమల్లు కొమురయ్య, ఉడుగుల కిష్టన్న, తాటికాయల ఎల్లయ్య, నాయిని రామస్వామి, నాగల రాజు, గన్నేపాక లక్ష్మయ్య, కుంటి భీమయ్య, రొడ్డ రాజు, కుంటి రామ్ నరసయ్య, పేట రాములు, నిర్మల సత్యం, దామర బాల నరసయ్య, తిప్పారప ఉప్పలయ్య, హనుమాన్ దాస్, బద్దింటి బాబు, ఎండి షరీఫ్, కళ్లెపు రామచంద్రం కార్మికులు సమైక్య పెయింటర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు సాల్మన్ రాజ్ జనార్ధన్,సుధాకర్, జెర్రీపోతుల రాజు, కుక్కుడాల పుల్లయ్య, కాళ్ళకోటి విజయ్, బోనోతు రవి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి

- జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- సమస్యలు వెంటనే పరిష్కరించాలి.
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య



వరంగల్, సెప్టెంబర్ 22, జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, హనుమకొండ జిల్లా అధ్యక్షలు కార్యదర్శి టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందనితెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాద్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాద్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు. నూతనకమిటీ ఎన్నిక..టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గద్దం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.



## పుట్టినరోజు నే అంతిమయాత్ర...

- ఎంచగూడెం లో జర్నలిస్ట్ పరుశురాం సతీమణి మౌనిక(పల్లవి) అంతిమయాత్రలో పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్ లు...
- జర్నలిస్ట్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..
- ఇదేరోజున మౌనిక (శెట్టి పల్లవి) సెప్టెంబర్ 22 వ తేదీ 1993 సంవత్సరంలో అమ్మ కడుపు లోంచి భూమిపైకి వచ్చి ఈ.. ప్రపంచాన్ని చూసింది..!!
- బతుకమ్మ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి నిన్న రాత్రి మరణించిన మౌనిక తాను పుట్టి..., భూమిపైకి వచ్చిన రోజు (సెప్టెంబర్ 22) నే విగతజీవిగా భూమితల్లి ఒడిలో కలిసిపోయింది...!!







కొత్తగూడ సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం లో జరిగింది. కొత్తగూడ మండల జనంసాక్షి విలేకరి పరుశురాం సతీమణి మౌనిక నిన్న సాయంత్రం ఆనందంగా బతుకమ్మను తీసుకుని గ్రామకూడలికి వెళ్లి, మహిళలందరితో కలిసి ఆడిపాడుతూ.. అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందింది. ఆమె అంతిమయాత్ర ఈరోజు ఎంచుగూడెం లో జరగగా ఊరంతా విషాదంలో మునిగిపోయుంది. ఎంచుగూడెం లో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మౌనిక మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి కన్నీటినివాళులు అర్పించారు. జర్నలిస్ట్ పరుశు రాం కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షుడు సి హెచ్ శ్రీనివాస్ తోపాటు జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, కొత్తగూడ మండలఅధ్యక్షులు ఎస్ కే సల్మాన్ పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు మహ్మద్ అజ్మీర్, యూనియన్ జిల్లాబాధ్యులు చంద్రబాను, గార్ల మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్, కొత్తగూడ మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ శర్మ, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్, బిక్షపతి, సుధాకర్, తాటి సుదర్శన్, బైరబోయిన వినయ్, రాజు, ఎక్కా నరేష్, పలువురు సంఘ బాధ్యులు, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అటుకుల బతుకమ్మ



హన్మకొండ , సెప్టెంబర్ 22 ,గోపాలపురం సాయికృష్ణ కాలనీ రోడ్ నెం.4లోమహాలక్ష్మి ఆలయం వద్ద అటుకుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఇది ఆశ్వయుజ మాసంలో వచ్చే శుద్ధ పాడ్యమి రోజు జరుగుతుంది. సోమవారం నైవేద్యంగా సప్పిడిప్పు,బెల్లం,అటుకులు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన, పదార్థాన్ని సమర్పించారు. అటుకుల బతుకమ్మ ఆడపడుచుల ఉత్సాహాన్నీ, పండుగ వైభవాన్ని మరింత పెంచుతుంది, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శైలజ,నవ్య,స్వప్న, సుమలత, గౌతమి, సౌజన్య, సుస్మిత , సౌమ్య ,ప్రభ మరియు సమన్విత రావు ,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- విద్యుత్ కాంతులతో వెలుగుతున్న వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం





మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్(సూర్య): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మానుకోట జిల్లా కేంద్రంలో అంబరాన్ని అంటుతున్నాయి స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమైనాయి ముందుగా ఉదయం 8 గంటలకు స్థానిక రామాలయం నుండి సన్నాయి మేళా తాళాలతో అమ్మవారికి పండ్లు పూలు పట్టు వస్త్రాలు శోభయాత్రగా వాసవి దేవాలయానికి తీసుకురాగా అనంతరం భక్తిశ్వద్ధతో వేదమంత్రాల మధ్య అమ్మవారి విగ్రహాన్ని స్థాపించడం జరిగింది ఉదయం 11 గంటలకు ప్రముఖ వేద పండితులు తాటిపాముల నరసింహమూర్తి తాటిపాముల దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో చండీ హెూమం నిర్వహించగా దేవాలయంలో కొలువుదీరిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ కు పంచామృతాభిషాకాలను నిర్వహించారు అనంతరం నూతనంగా దేవాలయంలో ఏర్పాటు చేసిన ఏసీ మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి అమ్మవారి వెండి విగ్రహానికి పంచామృతాలతో సువర్ణ పల పుష్పాలతో అర్చన అభిషేకాలు నిర్వహించారు